# గొప్పవారి సరదాలు

ప్రపంచంలో అందరికీ మైసూరుపాక్‌లే యిష్టమైతే, పకోడీలమ్మేవాడు, తనుచేసిన పకోడీలే తినిబ్రతకాలి. వాడికిమైసూరుపాకులుంటేవు. సరికదా అన్నంకూడా వుండదు. ఆడా మొగా అంతా వైట్ పాంట్సు. జెర్కిన్సు వేసుకు తిరుగుదామనుకుంటే చీరలు కంపెనీవాళ్ళు ఆ చీరలతోనే నెత్తినవెంగేసుకోవాలి. అందరి రుచులూ ఒక్కలా వుంటాయా? వుండవు. అందుకే జిహ్వకో రుచి, అన్నారు.

అభిరుచులూ అంతే. ప్రెసిడెంటు జాన్సన్‌కి పికిలిపిట్టలువండేలంటే యిష్టంవుండొచ్చు. అతనికి పికిలిపిట్టలు దొరక్కపోవచ్చు. టుంకూ అబ్దుల్ రహమాన్‌కి తబలా వాయించాలన్న వాంఛ వుండొచ్చు. అతనిదగ్గరబోలెడు తబలాలుండొచ్చు. కాని వాయించడం రాకపోవచ్చు. వాయించడం వస్తే టైము లేకపోవచ్చు.

నలుపు కొందరికిష్టం. తెలుపు యిష్టంకొందరికి. మరి కొంతమందికి అమెరికన్లంటేయిష్టం. యింకా కొంతమందికి నీగ్రోలంటేయిష్టం, అధమం నీగ్రోలకి. కొందరికి గాంధీగారిలాగా గావంచాకట్టుకొని, ఆశయాల కోసం జీవించి, మరణైపోయి చరిత్రలో శాశ్వత ముద్ర వేసుకోవాలంటే యింకొందరికి హిరణ్యకశిపుడిలాగో, హిట్లర్లాగో ప్రపంచాన్నంతా జయించి ప్రజల నెత్తురు తాగడం యిష్టం.

భారతం కొందరిష్టపడితే, బూతుపుస్తకాలంటే కొందరు ప్రాణం యిచ్చేస్తారు. పంచతంత్రం కొందరు పారాయణం చేస్తే, పెర్రీ మేసను కొందరు యిష్టపడతారు. ఒకరికి నాగేశ్వరరావు, మరొకరికి నాగేష్. ఒకరికి సావిత్రి, ఇంకొకరికి సయీరాబాను. కొందరికి కామెడీలు, కొందరికి ట్రాజెడీలు యిష్టం.

ఆఖరికి యిష్టమైనవారిలో, యింగ్లండులో చదువుకొని, స్విట్జర్లండులో స్కేటింగు నేర్చుకొని, పంచాక్షరిలో ఏకే పట్టభద్రురాలైన మల్టీమిలియనేర్ మధుసూదనరావుగారి ఏకైక పుత్రిక రాధని చెప్పుకోవచ్చు. ఆవిడకి ట్రాజెడీలంటే వెర్రి యిష్టం.

అసలావిడ పుట్టుకే మంచి గమ్మత్తైన సినిమాటిక్ ట్రాజెడీఅట. ఆవిడతల్లి లలితమ్మ నెలలు నిండగనే పురుటికి పుట్టింటికి వెళ్తోందిట. సగం తోవలో అనుకోకుండా పెద్ద గాలి, వాన వచ్చాయట. అలాటి భయంకర వాతావరణం అలవాటు లేని లలితమ్మ అలవాటు ప్రకారం మూర్ఛపోగా, ఆ కార్లోనే రాధ పుట్టిందిట. యిదంతా తరుచు లలితమ్మ రాధతో వర్ణించి చెప్పినప్పుడు "ఎంత ట్రాజికల్ బర్త్ నాదీ!" అని రాధకళ్ళు సంతోషంతో మెరుస్తాయి.




రాధ తన ఎయిర్‌కండిషన్డు గదిలోకూర్చొని ఎప్పుడూ బీదలపాట్లూ, అనాధుల ఆర్తనాదాలూ ఆకలి అరుపులూ గల పుస్తకాలే చదువుతుంది. ఏరోప్లేనులాంటి కార్లో వెళ్ళి బీదవాళ్ళ పిల్లలకి చాక్‌లెట్లు, క్రీమ్ బిస్కట్లు పంచని రోజుండదు. ఎయిర్‌కండిషన్డు థియేటర్లో ఆమె ఎప్పుడూ ఇటలీ పేదవారి సినిమాలూ, ఫ్రెంచి విప్లవానికి ముందు వారి పేదప్రజల పాట్లూ చూస్తుంది. ఆమె గదిలో వ్రేలాడుతున్న నిలువుసైజు తైలవర్ణ చిత్రం "భిక్షకి". ఆమె యీ మధ్య సమ్మర్‌కి బెంగుళూరు వెళ్ళినప్పుడు అక్కడ ఎగ్జిబిషన్‌లో మూడువేలకి కొంది.

అసలావిడకి గొప్పవాళ్ళంటే అసహ్యం. పేదవాళ్ళే ఆమె ప్రాణస్నేహితులు. ఆమె ఎందరో బీదవిద్యార్థులకి జీతాలు కట్టి పుస్తకాలు కొంది. వాళ్ళ మమ్మీ కొన్న షెర్లిన్ చీరలు, బెనారసు బ్లౌజులు సగంపైగా యింకా కొత్త మాయకుండానే అడుక్కునే వాళ్ళకీ, అనాథ శరణాలయాల్లో ఆడపిల్లలకీ యిచ్చేస్తుంది.

ఆమెకి మామూలు మనిషి కోరుకొనేవీ, కోరుకోలేనివీ అన్నీ వున్నాయి. ఒక్క పరీక్ష కూడా తప్పలేదు. అరకప్పు మందు ఒక్కనాడూ తాగలేదు. వాళ్ళ డాడీ తిట్టలేదు. వాళ్ళ మమ్మీ కసరడంకూడా చెయ్యదు. పోనీ తల్లి లేని పిల్లగానైనా కనీసం బాధపడడానికి వీల్లేకుండా పోయింది. అప్పుడే పోతపోసిన కంచువిగ్రహం లాంటి తల్లి వుండబట్టే. డబ్బు అవసరాలకి సరిపోదేమో బాధపడదాం అంటే, ఆమె అడక్కుండానే అడగదల్చుకున్నదానికి రెట్టింపు యిస్తారు వాళ్ళ డాడీ.

ఆమెకున్న ఒక్క కష్టమూ, తనకి మనిషి కుండవలసిన కనీసపు కష్టాలన్నా లేవే అన్న బాధే. ఆ బాధ ఆవిడ నరనరాన్నీ పీల్చివేస్తోంది. క్రిష్టియన్లలో కలిసిపోయి, ఏ ఆఫ్రికాలోనో, ఏ కుష్టువారికో సేవచేద్దామా అనుకునేది ఓసారి. మరోసారి తనో పెద్ద రచయిత్రి అయిపోయి ఆకలి అరుపులతో, పేదల పిలుపులతో, కారే కన్నీళ్ళతో కలవారి మనసుల్ని మార్చేద్దామనుకునేది. మరోసారి పెద్ద ఫ్యాక్టరీ పెట్టి, అందులో పనిచేసే కూలాళ్లందరికీ తలో వాటా యిచ్చేద్దామనుకునేది. యింకోనాడు తమ కారు బీద డ్రైవర్ని పెళ్ళాడేసి, వాడికి చదువూ, సంస్కారమూ చెప్పి, వాణ్ణో పెద్ద సినిమా హీరో చెయ్యాలని అనుకొని వాడికిదివరకే యిద్దరు పెళ్ళాలు, ముగ్గురు ముండలు వున్నారనీ, వాడు వాళ్లందర్నీ వంతుల వారీగా తంతాడనీ, తెలుసుకొని ఆ ప్రయత్నం మానేసింది. ఆఖరికి ఏ కులంతక్కువ వాడినో ప్రేమించి, భగ్న హృదయగా భారంగా వీణ మీటుతూ, తన శేష జీవితం ఏకాకిలోనో గడుపుదామనుకొంది. కాని ఆమెని తక్కువకులం వాడుకాని, ఎక్కువ

బీనాదేవి

కులంవాడు కాని ఎప్పుడూ ఆకర్షించలేదు.

"యింక నా జీవితానికి కష్టాలు రాయలేదు కాబోలు భగవంతుడు" అని ఆమె విచారిస్తున్న సమయంలో "యింక నా కష్టాలకేం కొదువలేదు" అనుకొంది. ప్రథమంగా డాక్టర్ రామనాథరావుని చూసినప్పుడు.

అతనికీ ట్రాజెడీలంటేనే యిష్టం. అయితే భగవంతుడికి అతనంటే యింకా యిష్టం. అందుచేత భగవంతుడు అతని పట్ల కరుణ కలిగినవాడై ఎప్పుడూ ముద్దాడే అతని తల్లిని తీసుకొని. నిత్యం తన్నే సవతల్లిని అతి చిన్నతనంలోనే యిచ్చి. అతను కాస్త పెద్దయ్యేటోగానే. అదే కరుణతో అదే భగవంతుడు-తనకున్న రెండెకరాలూ రెండో భార్య పేర రాయించేసి. అతనితండ్రిని తీసుకొనిపోయేడు. యింక ఆ తర్వాత రామనాథరావు ఒక రింట్లో తిని. మరొకరి అరుగుమీద పడుకొని. పక్కవాడి పుస్తకాలు చదివి పరీక్షలు పాసై. ఎమ్బిబియస్ చదువుతున్నాడు.

"ఎన్ని కష్టాలతనికి" అని అసూయ పడింది రాధ.

డాక్టర్ రామనాథరావు అందగాడు. అహంకారి కాడు. రంగులో రాధకన్న తెలుపైనా. వర్ణంలో రాధకన్న రెండు మూడు మెట్లు తక్కువ. పొడవులో ఆమెకంటె రెండుమూడంగుళాలుఎత్తువున్నా. ఆస్తిలో పది పన్నెండు లక్షలు పొట్టివాడు. రాధ ఆస్తి కనీసం పన్నెండు లక్ష లుంటుంది.

"అన్ని విధాల నాకు తగినవాడు" అనుకొంది రాధ. అతన్తో పరిచయం పెరుగుతున్న కొద్దీ. ఎంత ముదిరినా ఏమీ అనుకుంటున్నట్టులేదు రామనాథరావు.

* * *

వెన్నెలవున్న యిసుకలో పసుపుతోట దగ్గర రాధా, రామనాథరావూ కూర్చున్నారు. పన్నీరులా ప్రవహిస్తోంది పక్కనున్న సెలయేరు. సెలయేటి సంగీతానికి సన్నగా ఆలాపిస్తున్నాయి సరుగుడు చెట్లు. దేవతలు రాసక్రీడలాడుకుంటున్నట్లు ఎర్రబడింది ఆకాశం. చెట్టుమీది పిట్టల జంట ఒకటి క్రింద నున్న జంటను చూసి గుస గుస లాడుతున్నాయి.

"ఎంత బావున్నారో వీళ్ళు" మీటింది ఆడదాని

"ఆవిడకి అతనంటే ప్రాణం"

మొగపిట్ట మురిపెంగా.

"మరే! అతనికి మాత్రం. పాపం పైకి

చెప్పాలంటే భయం"

వాటి సంభాషణ యిలా వూహించుకుంటున్న రాధ "పూర్వం రాకుమారులకి పక్షిభాష వచ్చేదట. నేనుకూడా ఆ రాకుమారుడినైతే ఎంత బావుణ్ణు" అన్న రామనాథరావు మాటకి ఉలిక్కిపడింది. ఆమాటల అంతరార్థం అవగతం కాగానే ఆవిడ శరీరం సిగ్గుతో జలదరించింది.

* * *

తనప్రణయం, రామనాథరావుని. పెళ్ళాడతలచిన వైనం. రాధ తల్లితో చెప్పింది.

"ఛీ! సిగ్గుమాలినదానా! నాతో యీమాట చెప్పడానికి నీకు నోరెలా వచ్చింది? కులంతక్కువ వెధవని. అనాకానికి తికానా లేక అరుగులమీద చదువుతున్న అప్రాచ్యుణ్ణి చేసుకుంటాననడానికి అసలు నీకు బుద్ధెలా లేకపోయింది? అసలు నిన్నని ఏం లాభం? నిన్ను పెద్దచదువులు చదివించి, మగాడిలాపెంచిన మీ నాన్నని అనాలి. ఇంటావంటా ఏనాడైనా ఎరుగుదుమా యిలాటి అప్రభంశపుపనులు? మావంశంలో చెడపుట్టేవు నువ్వు. ఏంచూసి వరించేవు తల్లీ వాడ్ని? అందం వుంటే చాలనుకున్నావేమో, అనక అడుక్కోవడానిక్కూడా అర్హతవుండదుమీకు. ఛీ! ఛీ!! యివాళనుండి నీకునేను అమ్మనుకాను. నాకు నువ్వు కూతురివికావు. అసలు నాకు పిల్లలే పుట్టలేదనుకుంటాను. పో. నాఎదుటనుండి" అని తల్లి అంటున్నదని ఆశించిన రాధకి "నీయిష్టం కాదన్న దెవ్వరు తల్లీ. నీయిష్టమే మా సంతోషం. పోయి మీనాన్నని కూడ అడుగు" అన్న లలితమ్మ మాటలకి మతిపోయినట్లయింది.

ఆ రాత్రి-డ్రాయింగ్ రూములో గోడల గులాబీ రంగు ట్యూబులైట్ల కాంతిలో వెలిసినట్లుగా కనిపిస్తోంది. సంతర్పణలో దిక్కుమాలినవాళ్ళ గోలలా వుంది బైటవర్షంరొద. మూసిన కిటికీతలుపు సందు

## లేత మనసులు

గర్భిణీగావున్న తల్లి తన మూడేళ్ళ కొడుకు నిలా అడిగింది:

"ఒరేయ్ నానీ! నీకు తమ్ముడు కావాలా? చెల్లెలు కావాలా?"

"నాకు బొమ్మకుక్కపిల్ల కావాలమ్మా" ముద్దుగా అన్నాడు వాడు.

సత్తి అదృష్టదీపక్

ల్లోంచి బుసకొడుతున్న నాగులా ప్రవేశిస్తోంది ఈదురుగాలి. బయటి వాతావరణమంతా రాధ మనస్సులాగే భీభత్సంగా వుంది.

ఆరో పెగ్గు వేసుకుంటున్న మధుసూదనరావుగారి కళ్ళు, బైట మెరుపు కాంతిలో ఆకలితోవున్న పులి కళ్ళలా ఎర్రగా మెరుస్తున్నాయి.

మాటలు తూస్తూ నెమ్మదిగా, బరువుగా అంతా వివరించిన తరువాత రాధ "అతనికీ యిష్టమే. మీ అంగీకారం, ఆశీర్వాదాలు కావాలి డాడీ" అని దేవుడిలా వున్న రాయీ, రాతిలో వున్న దేవుడూ కరిగేలా ప్రార్థించింది అతన్ని.

మిలియనేర్ మధుసూదనరావుగారి కళ్ళు యింకొంచెం ఎరుపెక్కాయి. V A T 69 బాటిలు ఎంతో మెజెస్టిక్‌గా పట్టుకొని, ఎడమ చేతిలోని గ్లాసులో ఏవో పెగు పోసుకుంటూవుంటే తొలిసారి అతని చెయ్యి వణికింది. అతను రాధవేపు సూటిగా చూస్తూ సిప్‌చేసిన గ్లాసు టేబిలుమీద పెట్టేసి "సో. నువ్వా కుర్రడాక్టర్ని పెళ్ళాడతానంటావు. అవునా. కమాన్. లెటక్ టాక్ ఫ్రేంక్లీ. నీ వయస్సెంత? మహావుంటే యిరవై. యింక నువ్వు చూసిన ప్రపంచం ఎంత? స్విట్జర్లండులో బిసుగుట్టలు. లండన్లోని స్కూలు బిల్డింగు, మనిల్లు. అంతేనా. యింక మనకున్న ఆస్తి ఏ మాత్రం వుంటుందో నువ్వు అంచనావెయ్యగలవా? పన్నెండులక్షల పైనే అని నాజ్ఞాపకం. రామనాథం డాక్టరై నెలకెంత తేగలడు? అయితేఅనవంపలు. కాకపోతేవెయ్యిలోపు. "నా ఆస్తి అతనిదికాదా?" అనకుగువాడని నీకుంది. నాకుతెలుసు. కాని నీది అతనిదెలా అవుతుందే పిచ్చి తల్లీ. యీ కాలంలో ఎవరికర్మ వాడిది. ఎవడి పాపం వాడిది. అలాగే ఎవడి డబ్బు వాడిదే. మొగుడు పెళ్ళాన్ని కిస్తున్నాడా? తల్లి పిల్లకి పెడుతోందా?

చీపురుకట్టతో తుడుచుకుంటాంగాని, ఫ్లవర్ వేజులో పెడతామా! పెట్టం? గొప్పవాడు కొన్ని పరిస్థితుల్లో బీదవాడౌతాడేమోగాని, బీదవాడు ఏ పరిస్థితుల్లోను. గొప్పవాడు కాడు. కాలేడు. యింక కులం అంటావా? డబ్బుతోనే కులంకూడా వస్తుంది. డబ్బులేకపోతే వున్న కులంకూడా పోతుంది. ఇదీ యిప్పటి పరిస్థితి." అంటూ సిప్ చెయ్యడంకోసం ఓ క్షణం ఆగేరు.

అతని మాటలు వింటున్న రాధకి తన కింద భూమి పగిలి తను సీతాదేవిలా భూమిలోకి దిగిపోతున్నట్టూ, తన బంగారు గోడలు పగిలి తను సజీవ సమాధి అయిపోతున్నట్టు అన్పించింది.

"కాబట్టి నువ్వు తీసుకున్న నిర్ణయానికి నిన్ను అభినందిస్తున్నాను. నిన్ను చూసి గర్వపడుతున్నాను. విష్ యు గుడ్‌లక్" అంటూ ముగించేరు.

అప్పుడు కూడా అతని మాటలు విన్న రాధకి తన పాదాలకింద భూమి పగిలిపోతున్నట్లు. తన బంగారు గోడలు కూలిపోతున్నట్టు అన్పించింది.

"కాశీలో శేషజీవితం భగ్న ప్రేమికురాలిగా గడుపుదామన్న ఒక్కకోరికా కూడా తీరలేదు" అని కుమిలిపోయింది.

* *

